


శ్రీశైల పాదయాత్రికుల ఏర్పాట్లపై పరిశీలన

ఆత్మకూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): శ్రీశైల మహా క్షేత్రంలో ఫిబ్రవరి 19 నుంచి మార్చి 1వ తేది వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహోత్సవాలకు కాలినడకన వెళ్లే భక్తుల సదుపాయాలను ఈవో శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. వెంకటాపురం, నాగలూటి ప్రాంతాల్లో వసతులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. గత ఏడాది కంటే ఈ ఏడాది పాదయాత్రికులకు మెరుగైన వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రత్యేకించి నాగలూటిలో అన్నదాన కేంద్రాలు, తాగునీరు, వసతి, తాత్కాలిక మరుగుదొడ్లు తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మురళీబాలకృష్ణ, ఎలక్ట్రికల్ విభాగం ఇన్‌ఛార్జ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చంద్రశేఖరశాస్త్రి, సుబ్బారెడ్డి, సహాయ ఇంజనీర్లు రంగప్రసాద్ ఉన్నారు.

నయా.. జోష్..!

- గత జ్ఞాపకాలతో 2024కు వీడ్కోలు
- 2025కు గ్రాండ్ వెల్‌కమ్
- అంబరాన్నంటిన నూతన సంబరాలు


న్యూ ఇయర్ కేక్‌తో యువతి

సరికొత్త ఆశయాలు.. నిర్ణయాలు.. వెరసి సంబరాలు.. సంతోషాల మేళవింపుతో 2024 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ నంద్యాల జిల్లా ప్రజలు 2025 కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. జిల్లా వ్యాప్తంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువత కేరింతల మధ్య నూతన సంవత్సర వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పార్టీలు చేసుకున్నారు. జిల్లా కేంద్రంతో పాటు పట్టణాలు, మండల కేంద్రాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్ షాపులు న్యూ ఇయర్ కోసం ప్రత్యేక ఆఫర్లు ప్రకటించాయి. దీంతో కొనుగోలుదారులతో సందడిగా మారాయి. నంద్యాల పట్టణంలో కొత్త సంవత్సర ఆరంభ వేడుకల్లో యువత సందడి చేశారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత చిన్నాపెద్దా అనే తేడా లేకుండా కేక్ కట్ చేసి న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొన్నారు. బైక్‌లపై తిరుగుతూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అర్ధరాత్రి వివిధ కూడళ్లలో యువత కేక్‌లు కట్‌చేసుకొని పరస్పరం కేక్‌లను అందించుకూంటూ ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు. నగరంలో ఎలాంటి అవశ్రుతులకు చోటు లేకుండా పోలీసు అధికారులు గట్టి చర్యలు తీసుకున్నారు. నగరంలోని పలు చోట్ల మ్యూజిక్ సిస్టమ్స్ డీజే పాటలతో నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు.

- నంద్యాల కల్చరల్ (ఆంధ్రజ్యోతి)

ప్రజా శ్రేయస్సే లక్ష్యం

- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి
- జిల్లా ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు


రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

బనగానపల్లె, డిసెంబరు 31, (ఆంధ్రజ్యోతి): కొత్త సంవత్సరంలో ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు, రైతులు, యువత, అన్ని వర్గాల ప్రజలు నూతన సంవత్సరంలో పాడి పంటలతో సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు బీసీ కుటుంబ అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో వర్షాలు బాగా పడి రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో, పాడి పంటలతో గ్రామాలు కళకళలాడాలని కోరారు. కొత్త సంవత్సరంలో ప్రజలకు అంతా మంచి జరగాలని కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా నూతన సంవత్సరం వేడుకలకు తాను దూరంగా ఉంటున్నట్లు తెలిపారు. వ్యక్తిగత కారణాలతో నూతన సంవత్సరం సందర్భంగా బనగానపల్లెలో అందుబాటులో ఉండడం లేదన్నారు. ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎవరూ క్యాంపు కార్యాలయానికి రాకూడదని విజ్ఞప్తి చేశారు. ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవాలని మంత్రి బీసీ పిలుపునిచ్చారు.



ఆశలు.. ఆశయాలు!

కర్నూలు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి):

కాలగమనంలో ఓ ఏడాది ముగిసింది. మధుర జ్ఞాపకాలను పదిలం చేసుకుని.. చెడు సంఘటనలు వదిలేస్తూ 2024కు ప్రతి ఒక్కరూ ఘన వీడ్కోలు పలికారు. సరికొత్త ఆశయాలు.. నిర్ణయాలు.. వెరసి సంబరాలు.. సంతోషాల మేళవింపుతో కొత్త ఏడాదిలోకి అడుగు పెట్టారు. జిల్లా పాలనయంత్రాంగం, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, యువత, మహిళాలు.. ఇలా వివిధ వర్గాల వారిని ఆంధ్రజ్యోతి పలకరించింది. నవ వసంతంలో అడుగులు వేసిన వేళ ఎలాంటి లక్ష్యాలు నిర్దేశించుకున్నారని పలకరించింది. ఒక్కొక్కరిది ఒక్కో లక్ష్యం. అంతిమంగా ప్రగతి వికాశమే ఆశయంగా ముందుకు సాగుతామని వెల్లడించారు.

ప్రాణం విలువ తెలిసేలా అవగాహన



మానవ తప్పిదాలు, ఆటోల వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు సేఫ్టీ ఎంతో ముఖ్యం. టెక్నికల్ డ్రైవింగ్‌పై అవగాహన ఉండాలి. చిన్నచిన్న విషయాలకు గొడవలు పడి ప్రాణాలు మీదకు తెచ్చుకుంటున్నారు. అదే క్రమంలో సెల్‌ఫోన్లలో అభ్యంతరకరమైన వెబ్‌సైట్లు వినియోగించి యువత పెడదారి పడుతున్నారు. మూడు అంశాలను ప్రత్యేకంగా తీసుకొని ప్రజల్లో అవగాహన కల్పించేలా 2025లో ముందుకు వెళ్తాం. అదే క్రమంలో కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తాం. ప్రాణం విలువ ప్రజలకు తెలిసేలా చైతన్యం కల్పించే ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం.

- డాక్టర్ కోయ ప్రవీణ్, డీఐజీ, కర్నూలు రేంజ్

జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం



ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సమర్థవంతంగా చేర్చేందుకు జిల్లా యంత్రాంగం పటిష్టమైన కృషి చేస్తున్నాం. జూలై 7వతేదీన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నంద్యాల జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపించేందుకు కృషి చేస్తున్నాం. ప్రధానంగా రైతుల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారాలు, శాంతిభద్రతల పర్యవేక్షణ, పంచాయతీ శాఖలో సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. 2024లో రైతుల కళ్లలో ఆనందం చూశాను. నూతన సంవత్సరంలో నంద్యాల జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు పాటుపడతా. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కోసం పూర్తిస్థాయిలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేస్తాం.

- కలెక్టర్ రాజకుమారి

వచ్చే ఏడాదైనా ఆశాజనకంగా ఉండాలి



2024 సంవత్సరం ఆశించిన మేర కలసిరాలేదు. 7 ఎకరాల్లో వరి వేశాను. 2023లో వరి ధర రూ.3 వేలు పలికితే ఈ ఏడాది అందులో సగం కూడా పలకడం కష్టమైంది. దీంతో ఈ ఏడాది వ్యవసాయంలో నష్టాలను చవిచూడాల్సి వచ్చింది. ఈ ఏడాది చేసిన అప్పులు 2025వ సంవత్సరంలోనైనా తీరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్నా.

-కుమార స్వామి, రైతు, నెహ్రూనగర్, పగిడ్యాల మండలం

అనారోగ్యంతో చాలా బాధపడ్డాను



నాపేరు ఎం.పుష్పరాజ్. 28 సంవత్సరాల నుంచి ఆటోను నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నా. అయితే 2024లో అనారోగ్యంతో చాలా ఇబ్బంది పడ్డాను. ఒక రకంగా చెప్పాలంటే 2024 బ్యాడ్ ఇయర్. ప్రస్తుతం 2025 సంవత్సరంలో నాకు ఆరోగ్యంగా బాగావుండి నా కుటుంబానికి ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా పోషించుకుంటాననే ధైర్యం వచ్చింది. గత ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆటో ఇన్సూరెన్స్, ఎఫ్‌సి పర్మిట్ కోసం ఆర్థిక సహాయం చేస్తే బాగుంటుంది.

- పుష్పరాజు, ఆటో డ్రైవర్, నంద్యాల


పనులు పెరిగాయి



ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికులకు పనులు పెరిగాయి. గత ప్రభుత్వంలో వైసీపీ తీసుకువచ్చిన ఇసుక పాలసీ విధానం వల్ల భవన నిర్మాణాలు నత్తనడకన నడుస్తుండటంతో భవన కార్మికులకు రోజు వారి పనులు ఉండేవి కావు. ప్రభుత్వం మారిన తర్వాత భవన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. దీంతో రోజు వారి పనులు కలుగుతున్నాయి. దీంతో రోజుకు రూ.500లుగా కూలీని సంపాదించుకుంటున్నాను. భార్య, పిల్లలు, కుటుంబాలు ఆర్థికంగా నిలబెట్టుకుంటున్నాము.

- రాముడు, భవన నిర్మాణ కార్మికుడు, గుమ్మకొండ గ్రామం, డోన్.

మాది చేతల ప్రభుత్వం



మాది మాటల ప్రభుత్వం కాదు. అభివృద్ధి చేసి చూపిస్తున్నాం. ప్రజాభీష్టం మేరకు కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోంది. 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకే ప్రాధాన్యం ఇస్తున్నాం. కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్‌ను ఏర్పాటుకు శాసనసభ, శాసనమండలిలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది. ఆరు నెలల్లోనే రాష్ట్ర పునర్నిర్మాణానికి చంద్రబాబు కష్టపడ్డారు. కొత్త సంవత్సరంలోనూ ఇదే ఉత్సాహంతో పనిచేస్తాం. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోంది.

- రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్

నిరుద్యోగుల పరిస్థితి మారడం లేదు.



కొత్త సంవత్సరాలు వస్తున్న నిరుద్యోగుల పరిస్థితి మారడంలేదు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేనే 2025 సంవత్సరం సంతోషంగా జరుపుకోవడానికి అవకాశం ఉంటుంది. డిగ్రీ, పీజీలు చదివి నిరుద్యోగ యువత ఉద్యోగాల లేకుండా నిరుపయోగంగా ఉన్న పరిస్థితి ఉంది. ప్రభుత్వాలు మారుతున్న ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలేదు. ప్రతి సంవత్సరం కూడా ఎంతో సంతోషంగా జరుపుకోవాలని నిరుద్యోగుల ఆశిస్తుంటారు. ఈ సంవత్సరమైన కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుని ఉద్యోగాల భర్తీకి రూపకల్పన చేస్తేనే నిరుద్యోగుల కళ్లలో ఆనందం కనపడుతుంది.

- అబ్దుల్లా, కర్నూలు

- ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు
- సరికొత్త ఆశలకు ఊపిరి పోస్తూ
- 2025లో ఒక్కొక్కరిది ఒక్కో లక్ష్యం
- మంత్రి నుంచి సామాన్యుల వరకు మార్పు కోసం శపథం'

పారిశ్రామిక ప్రగతే లక్ష్యం



రాజకీయ జీవితంలో 2024 మరువలేనిది. కర్నూలు ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టాను. సీఎం చంద్రబాబు ఆశీస్సులతో కీలకమైన పరిశ్రమల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టాను. రాయలసీమ చిరకాల స్వప్నమైన హైకోర్టు బెంచ్ కర్నూలులో ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదించేలా కీలక బాధ్యతలు పూర్తి చేశా. రూ.14 వేల కోట్ల పెట్టుబడితో సెమికండక్టర్ పరిశ్రమలకు ఓర్వకల్లుకు తీసుకొచ్చా. 2025లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు, తీసుకొచ్చిన పరిశ్రమలు ప్రారంభించేలా కృషి చేస్తా. జిల్లాను పారిశ్రామిక ప్రగతి వైపు నడిపిస్తా. కర్నూలు నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రోడ్ల ఆధునికీకరణ, పచ్చదనం, తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం లక్ష్యంగా ముందుకు వెళ్తా. జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నా.

- టీజీ భరత్, పరిశ్రమల శాఖ మంత్రి

వ్యవసాయమే జీవనాధారం



వ్యవసాయమే జీవనాధారంగా ఏటా ఖరీఫ్, రబీలో పంటలు సాగు చేస్తున్నాను. కేసీ కెనాల్ ప్రధాన నీటి వనరు ఆధారంగా శిరివెళ్ల గ్రామ పరిధిలో 2024-ఖరీఫ్‌లో 20 ఎకరాల్లో నంద్యాల సోనా వరి పంటను సాగు చేశాను. ఎకరాకు దాదాపు రూ.35 వేల నుంచి రూ.40 వేల వరకు పెట్టుబడులు పెట్టి వరి పైరు సాగు చేయగా ఎకరాకు 35 నుంచి 40 బస్తాల మేర దిగుబడి వచ్చింది. వరి ధాన్యం దిగుబడి పర్వాలేదనిపించినప్పటికీ.. ధరలు దారుణంగా పడిపోవడంతో నష్టాలు చవిచూడాల్సి వచ్చింది. ఈ ఏడాది అప్పులు తీరుతాయని ఆశించినప్పటికీ ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర లేదు. రబీలో భాగంగా దాదాపు 20 ఎకరాల్లో విత్తన వరి సాగు చేసేందుకు పొలాలు సిద్ధం చేస్తున్నాను. 2025లో మంచి దిగుబడులు వచ్చి గిట్టుబాటు ధర దక్కితే అప్పుల ఊబిలో నుంచి బయటపడతాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు రాయితీపై యంత్రాలు, పరికరాలు అందించడంతో పాటు పంటలకు గిట్టుబాటు ధర కల్పించి అన్నదాతలను ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఉంది.

- కదం హనుమంతరావు, రైతు, శిరివెళ్ల

ఉపాధి పనుల్లో అక్రమాలు

- సామాజిక తనిఖీ ప్రజా వేదికలో బట్టబయలు
- రూ.6,08,203 రికవరీకి, 8,27,592 మొక్కల రీ ప్లాంటేషన్‌కు ఆదేశాలు



సామాజిక తనిఖీ ప్రజా వేదికలో వివరాలను తెలుపుతున్న సిబ్బంది

గడివేముల, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనుల్లో అవకతవకలు, సిబ్బంది రికార్డుల నిర్వహణ లోపం సామాజిక తనిఖీ వేదిక ద్వారా వెలుగులోకి వచ్చాయి. ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం 17వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఎస్ఆర్‌పీ కాశయ్య ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ బృందం 2023-24లో జాతీయ ఉపాధిహామీ పథకం, పంచాయతీరాజ్ శాఖలో జరిగిన 1,011 పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తనిఖీ చేశారు. ఉపాధిహామీ పనుల్లో జరిగిన అక్రమాలను సామాజిక తనిఖీ బృందం సభ్యులు అధికారులకు చదివి వినిపించారు. ఉపాధి హామీ కూలీల కన్నా వలంటీర్లకు వారం రోజులు మస్టర్‌లో హాజరు వేసినట్లు తనిఖీ బృందం గుర్తించింది. మినీ గోకులాల్లో అధిక ధరలకు రికార్డులు సృష్టించి నగదు మంజూరు చేసినట్లు గుర్తించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు మస్టర్ నిర్వహణ సక్రమంగా నిర్వహించలేదని అన్నారు. కూలీల సంతకాలు లేకుండానే నగదు ఇచ్చారని సామాజిక తనిఖీ బృందం గుర్తించింది. తిరుపాడు గ్రామంలో పని చేయని కూలీలకు పని చేసినట్లు హాజరు వేసి వేతనాలు ఇచ్చినట్లు గుర్తించారు. పంట కాలువ కొలతల్లో భారీగా తేడాలు ఉన్నట్లు గుర్తించారు. కరిమద్దెల గ్రామంలో చేసిన పనులకు ఇతర గ్రామాల రికార్డులను జత చేసి బిల్లులు స్వాహా చేసినట్లు గుర్తించారు. హార్టికల్చర్‌లో వేసిన మొక్కలు పర్యవేక్షణ లోపం వల్ల చనిపోయినట్లు గుర్తించారు. సామాజిక తనిఖీ బృందం గుర్తించిన అవకతవకల వివరాలను జిల్లా విజిలెన్స్ అధికారి అన్వారాబేగం వద్ద వివరించారు. నివేదికలు పరిశీలించిన అనంతరం రూ.6,08,203 ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి రికవరీ చేయాలని, 8,27,592 మొక్కలను రీప్లాంటేషన్ చేయాలని ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీవో భాస్కర్‌నాయుడు, ఏపీడీ బాలాజీనాయక్, శిభారాణి, అంబుడ్స్ పర్సన్ సురేంద్రకుమార్, జేక్యూసీ గంగాధర్, ఎంపీడీవో వాసుదేవ గుప్తా, ఏపీవో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగింపు

నంద్యాల కల్చరల్, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువును రెండు నెలలు పొడిగిస్తున్నట్లు కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ రాజకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 డిసెంబరు 31వ తేదీతో అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగిసిందని చెప్పారు. కాలపరిమితిని ఈ ఏడాది జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28 వ వరకు పొడిగిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు.

చంద్రబాబుతోనే ముస్లింల సంక్షేమం

- న్యాయశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్
- ఆత్మకూరులో జరిగే తబ్లీగ్ ఇస్తేమాకు రూ.2 కోట్లు
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్




మాట్లాడుతున్న మంత్రి ఎన్ఎండీ ఫరూక్

ఆత్మకూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు హయాంలోనే ముస్లింల సంక్షేమం సాధ్యమని రాష్ట్ర మైనార్టీ సంక్షేమం, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణ శివార్లలోని శ్రీశైలం రస్తాలో జనవరి 7,8,9 తేదీల్లో జరగబోవు తబ్లీగ్ ఇస్తేమా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, కలెక్టర్ రాజకుమారితో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు. వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆత్మకూరులో జరిగే ఇస్తేమా కార్యక్రమానికి సుమారు 3 లక్షల మంది ముస్లింలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఏలోటు రానివ్వకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. 2019లో కర్నూలులో జరిగిన అంతర్జాతీయ ఇస్తేమాకు అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.10కోట్ల నిధులను ఇచ్చిందని గుర్తు చేశారు. ఇటీవల మసీదు, చర్చీల్లో పనిచేసే ఇమామ్, మోజన్, పాస్టర్లకు కూడా గౌరవ వేతనాలు అందించినట్లు వివరించారు. ముస్లింల సంక్షేమానికి కేటాయించిన నిధులను కూడా దారి మళ్లించినట్లు చెప్పారు. అనంతరం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ.. ఆత్మకూరులో భారీ ఇస్తేమా జరగడం విషయమని అన్నారు. ఇస్తేమా ఏర్పాట్లలో ప్రణాళికబద్ధంగా వ్యవహరించి విజయవంతం చేయాలని అధికారులను సూచించారు. కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ.. ఇస్తేమా ఏర్పాట్ల నిర్వహణలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో శ్రీశైలం ఐటీడీఏ పీవో వెంకట శివప్రసాద్, ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి, డీఎస్పీ రామాంజీనాయక్, తహసీల్దార్ రత్నరాధిక, ఎంపీడీవో సుబ్రమణ్యం తదితరులు ఉన్నారు.

వాళ్లవి బెదిరింపు రాజకీయాలు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ

డోన్ రూరల్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ ఆరోపించారు. పట్టణంలోని పాతబస్టాండు రైల్వేస్టేషన్ రోడ్డులో మంగళవారం సాయంత్రం సీపీఐ నూరో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకుముందు కొత్తబస్టాండు ప్రధాన రోడ్డు నుంచి పాతబస్టాండు వరకు సీపీఐ ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభకు హాజరైన వారిని ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ పార్లమెంటులో ఇటీవల భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మాజీ సీఎం వైఎస్ జగన్ ఖండించకపోవడం దారుణమన్నారు. ఏపీలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే కరెంటు చార్జీలు పెంచిందన్నారు. ఆదానితో విద్యుత్ ఒప్పందం చేసుకుని రాష్ట్ర ప్రజలపై రూ.1.10 లక్షల కోట్ల విద్యుత్ భారాన్ని సీఎం చంద్రబాబు వేస్తున్నారని అన్నారు. ఆదానితో చేసుకున్న విద్యుత్ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, సుంకయ్య, మోట రాముడు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కి. లెనిన్‌బాబు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు నారాయణ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

భగత్‌సింగ్ విగ్రహావిష్కరణ

పట్టణంలోని గుత్తి రోడ్డులోని అమ్మా హోటల్ సర్కిల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ విగ్రహాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మంగళవారం రాత్రి ఆవిష్కరించారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమ్మ హోటల్ సర్కిల్‌లో భగత్‌సింగ్ సర్కిల్‌గా నామకరణం చేయాలని ఆయన మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు.

క్రైం తగ్గింది

- గత ఏడాదికన్నా 14.3 శాతం నేరాల తగ్గుదల
- పెరిగిన మర్డర్లు, సైబర్ నేరాలు, ఎస్సీ, ఎస్టీ కేసులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

నంద్యాల క్రైం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లాలో గత ఏడాదితో పోలిస్తే 2024లో నేరాల సంఖ్య తగ్గిందని ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అన్నారు. మంగళవారం ఎస్పీ కార్యాలయ కాన్ఫరెన్స్ సమావేశ భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన 2024లో జరిగిన నేరాల వివరాలను వెల్లడించారు. పోలీసు సిబ్బంది సమష్టిగా పనిచేసి 2023 కన్నా 2024లో నేరాలను 14.3శాతం తగ్గించారని అన్నారు. పోలీసు వ్యవస్థ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ప్రజారక్షణలో మరింత పకడ్బందీగా పనిచేసేందుకు సంసిద్ధంగా ఉన్నదని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ పెంచేలా, ప్రత్యేక కార్యాచరణ చేపట్టి జిల్లావ్యాప్తంగా వివిధ అంశాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను అమలు చేశామని తెలిపారు. 2024లో మర్డర్లు, సైబర్ నేరాల కేసులు పెరిగాయని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, రోడ్డుప్రమాదాల కేసులు స్వల్పంగా పెరిగాయని పేర్కొన్నారు. 2024లో 45హత్యలు జరగ్గా అందులో 31హత్యలు వివాహేతర సంబంధాలకు చెందినవేనని, మిగతావి కుటుంబ తగాదాలతో సంభవించినవేనన్నారు. విజిబుల్ పోలీసింగ్‌వల్ల ఈ ఏడాది నేరాల సంఖ్య 26శాతం తగ్గిందన్నారు. రాబరి కేసుల్లో 5 కేసులు ఛేదించి వందశాతం రికవరీ రేటు సాధించారన్నారు. 8.7.2024న బాలికపై అత్యాచారం కేసులో ముద్దాయిలకు స్పెషల్ పోక్సో కర్నూలు కోర్టు 5సంవత్సరాల కారాగార జైలు, లక్ష రూపాయల జరిమానా విధించిందన్నారు. జిల్లావ్యాప్తంగా నమోదైన మొబైల్ మిస్సింగ్, చోరీ కేసుల్లో సుమారు రూ.2.43కోట్ల విలువైన 1066మొబైల్ ఫోన్లను రికవరీ చేశామన్నారు. జిల్లాలోని పోలీస్ సిబ్బంది సమష్టిగా ఇదే స్ఫూర్తితో పనిచేసి 2025లో కూడా నేరాలను అదుపు చేస్తారని పేర్కొన్నారు. సమావేశంలో ఏఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.



కందుల కోసం గోనె సంచులు

కర్నూలు అగ్రికల్చర్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): రైతుల నుంచి కందులు కొనడానికి రూ.2 లక్షలతో గోనె సంచులను ఇస్తామని మార్క్‌ఫెడ్ డీఎం రాజు మంగళవారం తెలిపారు. మార్క్‌ఫెడ్ సంస్థ రైతుల నుంచి కొని వారి బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేసినట్లు తెలిపారు.

రెండో రోజూ కానిస్టేబుళ్ల పరీక్షలు

- అర్హత సాధించిన 197 మంది అభ్యర్థులు

కర్నూలు క్రైం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పోలీసు కానిస్టేబుళ్ల నియామక దేహదారుఢ్య పరీక్షలు మంగళవారం రెండో రోజు జరిగాయి. ఏపీఎస్‌పీ రెండో బెటాలియన్‌లో నిర్వహించే ఈ పరీక్షలను ఎస్పీ బిందుమాధవ్ పర్యవేక్షించారు. ఈ పరీక్షకు 600 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా.. 266 మంది బయో మెట్రిక్‌కు హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతీ ఫిజికల్ మెజర్‌మెం ట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టులు 1,600 మీటర్ల పరుగు పరీక్షలో 240 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. వీరిలో 221 మంది అర్హత సాధించారు. 100 మీటర్ల పరుగులో 221 మంది పాల్గొనగా 149 మంది అర్హత సాధించారు. లాంగ్‌జంప్‌లో 221 మంది పాల్గొనగా 189 మంది అర్హత సాధించారు. కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్షకు రెండో రోజు 197 మంది అర్హత సాధించారు.

మహిళ ఆత్మహత్య

సంజామల, డిసెంబరు 31: ప్రమాదకరమైన ద్రావణం తాగి ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన ఆల్వకొండ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన అబ్బిగార్ల గౌరమ్మ (50) మూడేళ్ల క్రితం కాలు విరిగి చికిత్స చేయించుకున్నా నడవలేని స్థితిలో ఉండటంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నం బంధువులు కోవెలకుంట్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి భర్త పెద్ద నరసిం హుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ రమణయ్య తెలిపారు.

అందుబాటులోకి తెస్తాం

కర్నూలు అగ్రికల్చర్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మార్కెట్ యార్డులో ప్రభుత్వం రూ. కోట్లు ఖర్చు పెట్టి నిర్మించిన గోదాములను రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు ప్రారంభించామని సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ జయలక్ష్మి తెలిపారు. రూ.2.50 కోట్లతో 2012లో గోదామును నిరుపయోగంగా ఉంచారన్నారు.











హిట్ అండ్ రన్ కేసులపై అప్రమత్తంగా ఉండాలి

కర్నూల లీగల్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు జిల్లాలో హిట్ అండ్ రన్ కేసులపై సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండి నేరస్థులను పట్టుకోవడంలో కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి కోరారు. మంగళవారం స్థానిక న్యాయ సేవా సదన్ భవనంలో జరిగిన హిట్ అండ్ రన్ కేసుల జిల్లా స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన హిట్ అండ్ కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను హిట్ అండ్ రన్ కేసులలో నేరస్థులను పట్టుకోవడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు.

డీసీసీబీ సీఈవోగా వెంకటేశ్వరస్వామి


కర్నూలు అగ్రికల్చర్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సీఈవోగా హైదరాబాదుకు చెందిన వెంకటేశ్వరస్వామిని నియమిస్తూ ఆప్కాబ్ ఎండీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు మంగళవారం కర్నూలు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయానికి చేరాయి. హైదరాబాదులో యూనియన్ బ్యాంకు రిటైర్డు చీఫ్ మేనేజర్‌గా పని చేసిన వెంకటేశ్వర స్వామి రెండు నెలల కిందట ఆప్కాబ్ నిర్వహించిన ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. సీఈవో మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో సహకార కేంద్ర బ్యాంకు సీఈవోగా తనకు అవకాశం దక్కడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.

ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు

కర్నూలు అగ్రికల్చర్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మార్కెట్ యార్డులో 13 రకాల పంట ఉత్పత్తుల విక్రయాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలోనే పెద్ద ఎత్తున పంట ఉత్పత్తుల విక్రయం కర్నూలు యార్డులో జరగడం విశేషం. తాజాగా వరి ధాన్యం క్రయ విక్రయాలను చేపట్టేందుకు సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ జయలక్ష్మి మంగళవారం మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. మిల్లర్లకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని సంక్రాంతి పండుగలోపు ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తామని అన్నారు. మిర్చి యార్డు సమీపంలో లేదా మరో చోట ధాన్యం అమ్మకాలను ప్రారంభించేందుకు పరిశీలిస్తున్నామని తెలిపారు.







అగ్రదేశాల సరసన ఇండియా

ఆళ్లగడ్డ (శిరివెళ్ల), డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పీఎస్ఎల్వీ-16 ప్రయోగం విజయవంతం కావడంతో భారతదేశం అగ్రదేశాల సరసన చేరిందని ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు అమీర్‌బాషా అన్నారు. ప్రయోగం విజయవంతమైన సందర్భంగా పట్టణంలోని అరుణోదయ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి శాస్త్రవేత్తలకు మంగళవారం అభినందనలు తెలియజేశారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

ఆళ్లగడ్డ (శిరివెళ్ల), డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జాబ్‌మేళాను ఈనెల 4న నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శివరామయ్య సూచించారు. అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.











సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం

● నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి


శిబిరంలో మాట్లాడుతున్న ఎంపీ శబరి, చిత్రంలో కోట్ల సుజాతమ్మ

బేతంచెర్ల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నాపరాళ్ల రాయల్టీ సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని నంద్యాల ఎంపీ బైరెడ్డి, శబరి, డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ యజమానులకు హామీ ఇచ్చారు. మంగళవారం సాయంత్రం బేతంచెర్లలో గనుల, ఫ్యాక్టరీలు, ట్రాక్టర్ల యజమానులు చేపట్టిన రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని ఎంపీ , మాజీ ఎమ్మెల్యే సందర్శించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కొవిడ్ సమస్య ఉందని రాయల్టీలను పెంచిందన్నారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాయల్టీ రూ.100లు ఉండగా.. వైసీపీ ప్రభుత్వం పెంచడంతో వారు చేసిన దుర్మార్గపు పాలన వల్ల చిన్న పరిశ్రమల యజమానులకు ఈ దుస్థితి నెలకొందని ఆరోపించారు. రాష్ట్ర క్యాబినెట్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ పరిశ్రమల యజమానులకు అందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య, సీనియర్ నాయకు రాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, మాజీ ఎంపీపీ సోమశేకర్ రెడ్డి, పోలూరు రాఘవరెడ్డి, చంద్ర శేఖర్, సుధాకర్, ప్రభాకర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, పరిశ్రమ యజమానుల సంఘం అధ్యక్షుడు హుశేన్ రెడ్డి, చంద్రమౌళీశ్వర్ రెడ్డి, నాగేశ్వరరెడ్డి, నాగమయ్య, మోహన్‌రావు, తిరుమలేష్ రెడ్డి, ఉపేంద్ర, రాంబాబు, వెంకటేశ్వర్లు, ఫ్యాక్టరీల యజమానులు కార్మికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● బేతంచెర్ల పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ రోడ్డులో ఉంటున్న లబ్ధిదారులు ఎల్లమ్మ, మాదన్న, తలారీ లక్ష్మీదేవిలకు ఎంపీ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పింఛన్లు పంపిణీ చేశారు. కమిషనర్ హరి ప్రసాద్, నాయకులు ఎల్ల నాగయ్య, బుగ్గన ప్రసన్నలక్ష్మి, రాఘవరెడ్డి, భీమేశ్వరరెడ్డి, షేక్షావలి చౌదరి పాల్గొన్నారు.

ఎస్సార్బీసీ అభివృద్ధికి కృషి

- ఎస్సార్బీసీ ప్రాజెక్టు చైర్మన్ కాట్రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న కాట్రెడ్డి

బనగానపల్లె, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): బనగానపల్లె, పాణ్యం, నియోజకర్గాల పరిధి మండలాల్లోని ఎస్సార్బీసీ ప్రాజెక్టు పరిధిలోని పంట కాల్వలు, ప్రధాన కాల్వల మరమ్మతుల కోసం తన వంతు కృషి చేస్తామని ఎస్సార్బీసీ ప్రాజెక్టు చైర్మన్ కాట్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని జిల్లెళ్ల గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తాను ఎస్సార్బీసీ ప్రాజెక్టు చైర్మన్‌గా ఎన్నికయ్యేందుకు సహకరించిన రోడ్లు భవనాల శాఖామంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి, ఎస్సార్బీసీ ప్రాజెక్టు పరిధిలోని సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేయనున్నట్లు తెలిపారు. మంత్రులు బీసీ జనార్ధన్‌రెడ్డి, ఫరూక్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత సహకారంతో నిధులు తీసుకువచ్చి అధ్వాన స్థితిలో ఉన్న ఎస్సార్బీసీ ప్రధాన కాల్వలకు, ఎస్సార్బీసీ పంట కాల్వల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఎస్సార్బీసీ అధికారుల సాయంతో ఎస్సార్బీసీ కాల్వలను మరమ్మతు చేయించి రైతులకు సేవలందిస్తామన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్ల ఆవిష్కరణ


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

చాగలమర్రి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): చాగలమర్రి గ్రామంలోని బాలుర, బాలికోన్నత పాఠశా లలో మంగళవారం ఎస్టీయూ క్యాలెండర్ల ను ఆవిష్కరించి ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు శాస్త్రీ, విజయలక్ష్మి, ఎస్టీయూ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశంకర్, సంఘం నాయకులు మాబుహుసేన్, శేషాద్రి, సురేషప్ప, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDITIONAL DISTRICT JUDGE, ALLGADDA
G.O.P No. 09/2024.
(In the matter of minor Khaji Junaid, aged about 15 years)
Khaji Arshiya Begum @ Hafijune ... **Petitioner**
-Versus-
To whomever concern ... **Respondent**

NOTICE TO THE GENERAL PUBLIC

Take notice that the petitioner, **Khaji Arshiya Begum @ Hafijune,** has filed the above case before the Hon'ble Court seeking permission to sell the property belonging to the minor, **Khaji Junaid,** as described below.

If any person has objections to the proposed sale, they are directed to appear before the Hon'ble Court on **06-01-2025 at 10.30 AM** to raise thair objections.

Description of Property:

Landed property situated in Kurnool District, Nandyal Registration District, Allagadda Sub Registration District within the village limits of Chinna Bodhanam, Chagalamarry Mandal, bearing the following particulars:

Survey No:333, **Extent:** Ac.01-38 1/2 Cents.
Boundaries: East: Land of Pedda Jaffar and others
West: Land of Bodhanam Thimma Reddy, **North:** Land of Khasim Bee, **South:** Land of Khaji Mahaboob Miah.

By Order of the Court

C.V. RAMANA RAO, Avocate, Allagadda. Cell: 99855 47550

ఏడుగురు విద్యార్థుల ఎంపిక

రుద్రవరం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎడ్యుకేషన్ ఎన్ఎంఎమ్ మెరిట్ టెస్ట్ స్కాలర్‌షిప్‌కు ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పాఠశాల నుంచి 20 మంది విద్యార్థులు పరీక్ష రాయగా ఏడుగురు ఎంపికయ్యారన్నారు. విద్యార్థులకు ప్రతి సంవత్సరం రూ. 45వేల చొప్పున ప్రతి విద్యార్థికి రెండు సంవత్సరాలు రూ. 90వేలు స్కాలర్‌షిప్ అందుతుందన్నారు. మెయిన్స్ 2025 జనవరి 19న మరో సారి ఉంటుందని తెలిపారు.





ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా **M/s. అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్** బూదవాడ (గ్రామం,జగ్గయ్యపేట మండలం, ఎన్.టి.ఆర్.జిల్లావారు, గుడిపాడు గ్రామం, ప్యాపిలీ మండలం, నంద్యాల జిల్లా ఆంధ్రప్రదేశ్ లోని గుడిపాడు గ్రామ పరిధిలోని రెవెన్యూ సర్వేనెంబర్ **666** నందు యకరములు **8.75 సెంట్ల** మరియు 669 సర్వే నెంబర్ నందు యకరములు **4.75** సెంట్ల మెరక భూమి మెరశి మొత్తము **13.00 యకరములు** భూమిని **శ్రీ అభిజీత్ రాజేంద్ర రౌత్ S/o.**రాజేంద్రరౌత్ 88/A నతారా మంచిఫీత్,నతారా టౌన్ మహారాష్ట్ర - 415002 వారి నుండి కొనుగోలు చేయుటకు నిర్ణయించుకున్నందున ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, వ్రాత పూర్వకముగా తగు డాక్యుమెంట్ల కాపీలతో ఈ క్రింది నోటీసు ఇచ్చినన్యాయవాదికి 7 రోజులలో పంపగలరు. లేనియెడల తదుపరి వచ్చే అభ్యంతరములను పరిగణలోనికి తీసుకొనబడవని తెలియజేయుచున్నాము.

షెడ్యూలు:నంద్యాలజిల్లా,ప్యాపిలీ మండలం, గుడిపాడు గ్రామము, ప్యాపిలీసబ్ రిజిస్ట్రీ ఇలాకా సర్వే నెంబర్ 666 నందు యకరములు **8.75 సెంట్ల భూమికి హద్దులు: తూర్పు :** సర్వే నెంబర్ 668 మరియు 669లోని భూమి,పడమర: ఈ సర్వేనెంబర్ లోనిమిగిలిన భూమి, **ఉత్తరం:** సర్వే నెంబర్ 656 మరియు667లోని భూమి, **దక్షిణం:** రిజర్వుఫారెస్ట్. మరియు సర్వే నెంబర్ **669 లోని** యకరములు **4.75 సెంట్ల భూమికి హద్దులు: తూర్పు:**ఈ సర్వే నెంబర్‌లోని మిగిలిన భూమిపడమర:సర్వేనెంబర్666లోనిభూమి, **ఉత్తరం:** సర్వేనెంబర్ 668 లోని భూమి **దక్షిణం:** రిజర్వుఫారెస్ట్.

SAMINENI VENKTESWARA RAO
B.Com LLM
Advocate ,D.No.5-55/1A, Main Road
Jaggalahpet, Ph : 9392722225
జగ్గయ్యపేట, తేది : 31.12.2024

విజయవంతం చేయండి

కొలిమిగుండ్ల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 5న విజయవాడలో నిర్వహించనున్న హైందవ శంఖారావం సభను విజయవంతం చేయాలని సమరసత ప్రతినిధులు శ్రీనివాసులు, చంద్ర శేఖరరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం హైందవ శంఖారావం సభ విజయవంతంపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో మహేష్ శర్మ, సభ్యులు పాల్గొన్నారు.







విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకోవాలి

డోన్ రూరల్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం చేతి వృత్తులవారికి అమలు చేస్తున్న పీఎం విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ సంధు వెంకటరమణ, పీఎం విశ్వకర్మ జిల్లా ఇంప్లిమెంటేషన్ సభ్యులు శివకృష్ణ, బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు హేమసుందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో డేటా ప్రో స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో చేతి వృత్తులకు సంబంధించి శిక్షణ పూర్తి చేసుకున్న 125 మందికి పట్టణ సీఐ ఇంతియాజ్‌బాషా సర్టిఫికెట్లను అందజేశారు. బీజేపీ నాయకులు రవి కుమార్, రామసుబ్బయ్య పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ జాతర

రుద్రవరం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆర్.నాగలవరం గ్రామంలో మంగళవారం వైభవంగా పెద్దమ్మ అమ్మవారి జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు పసుపు కుంకుమ సమర్పించారు. భక్తులకు గ్రామ పెద్దలు అన్నదానం చేశారు.

పంటమార్పిడి తప్పనిసరి

రుద్రవరం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : రైతులు పొలాల్లో పంట మార్పిడి తప్పని సరిగా పాటించాలని ఏడీఏ రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దకంబ లూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

నూతన సంవత్సర వేడుకలకు సిద్ధం

బనగానపల్లె, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2025 సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ప్రజలు మంగళవారం సిద్ధమయ్యారు. కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తమ పెద్దలకు, గురువులకు, స్నేహితులకు తెలుపుకునేందుకు చాక్లెట్లు, స్వీట్లు కొనుగోలు చేయడం, గ్రీటింగ్ కార్డులు, కేక్‌లు కొనుగోలు చేయడంతో పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పోలీసులు పట్టణంలో పలు ఆంక్షలు విధించారు. ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించేందుకు పట్టణంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.













అగ్రదేశాల సరసన ఇండియా

ఆళ్లగడ్డ (శిరివెళ్ల), డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పీఎస్ఎల్‌వీ-16 ప్రయోగం విజయవంతం కావడంతో భారతదేశం అగ్రదేశాల సరసన చేరిందని ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు అమీర్‌బాషా అన్నారు. ప్రయోగం విజయవంతమైన సందర్భంగా పట్టణంలోని అరుణోదయ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి శాస్త్రవేత్తలకు మంగళవారం అభినందనలు తెలియజేశారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

ఆళ్లగడ్డ (శిరివెళ్ల), డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జాబ్‌మేళాను ఈనెల 4న నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శివరామయ్య సూచించారు. అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం

● నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి

బేతంచెర్ల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నాపరాళ్ల రాయల్టీ సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని నంద్యాల ఎంపీ బైరెడ్డి, శబరి, డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ యజమానులకు హామీ ఇచ్చారు. మంగళవారం సాయంత్రం బేతంచెర్లలో గనుల, ఫ్యాక్టరీలు, ట్రాక్టర్ల యజమానులు చేపట్టిన రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని ఎంపీ , మాజీ ఎమ్మెల్యే సందర్శించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కొవిడ్ సమస్య ఉందని రాయల్టీలను పెంచిందన్నారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాయల్టీ రూ.100లు ఉండగా.. వైసీపీ ప్రభుత్వం పెంచడంతో వారు చేసిన దుర్మార్గపు పాలన వల్ల చిన్న పరిశ్రమల యజమానులకు ఈ దుస్థితి నెలకొందని ఆరోపించారు. రాష్ట్ర క్యాబినెట్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ పరిశ్రమల యజమానులకు అందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య, సీనియర్ నాయకురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, మాజీ ఎంపీపీ సోమశేకర్ రెడ్డి, పోలూరు రాఘవరెడ్డి, చంద్ర శేఖర్, సుధాకర్, ప్రభాకర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, పరిశ్రమ యజమానుల సంఘం అధ్యక్షుడు హుశేన్ రెడ్డి, చంద్రమౌళీశ్వర్ రెడ్డి, నాగేశ్వరరెడ్డి, నాగమయ్య, మోహన్‌రావు, తిరుమలేష్ రెడ్డి, ఉపేంద్ర, రాంబాబు, వెంకటేశ్వర్లు, ఫ్యాక్టరీల యజమానులు కార్మికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


శిబిరంలో మాట్లాడుతున్న ఎంపీ శబరి, చిత్రంలో కోట్ల సుజాతమ్మ

● బేతంచెర్ల పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ రోడ్డులో ఉంటున్న లబ్ధిదారులు ఎల్లమ్మ, మాదన్న, తలారీ లక్ష్మీదేవిలకు ఎంపీ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పింఛన్లు పంపిణీ చేశారు. కమిషనర్ హరి ప్రసాద్, నాయకులు ఎల్ల నాగయ్య, బుగ్గన ప్రసన్నలక్ష్మి, రాఘవరెడ్డి, భీమేశ్వరరెడ్డి, షేక్షావలి చౌదరి పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకోవాలి

డోన్ రూరల్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం చేతి వృత్తులవారికి అమలు చేస్తున్న పీఎం విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ సంధు వెంకటరమణ, పీఎం విశ్వకర్మ జిల్లా ఇంప్లిమెంటేషన్ సభ్యులు శివకృష్ణ, బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు హేమసుందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో డేటా ప్రో స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో చేతి వృత్తులకు సంబంధించి శిక్షణ పూర్తి చేసుకున్న 125 మందికి పట్టణ సీఐ ఇంతియాజ్‌బాషా సర్టిఫికెట్లను అందజేశారు. బీజేపీ నాయకులు రవి కుమార్, రామసుబ్బయ్య పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ జాతర

రుద్రవరం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆర్.నాగలవరం గ్రామంలో మంగళవారం వైభవంగా పెద్దమ్మ అమ్మవారి జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు పసుపు కుంకుమ సమర్పించారు. భక్తులకు గ్రామ పెద్దలు అన్నదానం చేశారు.

పంటమార్పిడి తప్పనిసరి

రుద్రవరం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : రైతులు పొలాల్లో పంట మార్పిడి తప్ప ని సరిగా పాటించాలని ఏడీఏ రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దకంబలూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

నూతన సంవత్సర వేడుకలకు సిద్ధం

బనగానపల్లె, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2025 సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ప్రజలు మంగళవారం సిద్ధమయ్యారు. కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తమ పెద్దలకు, గురువులకు, స్నేహితులకు తెలుపుకునేందుకు చాక్లెట్లు, స్వీట్లు కొనుగోలు చేయడం, గ్రీటింగ్ కార్డులు, కేక్‌లు కొనుగోలు చేయడంతో పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పోలీసులు పట్టణంలో పలు ఆంక్షలు విధించారు. ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించేందుకు పట్టణంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎస్సార్బీసీ అభివృద్ధికి కృషి

- ఎస్సార్బీసీ ప్రాజెక్టు చైర్మన్ కాట్రెడ్డి

బనగానపల్లె, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): బనగానపల్లె, పాణ్యం, నియోజకర్గాల పరిధి మండలాల్లోని ఎస్సార్బీసీ ప్రాజెక్టు పరిధిలోని పంట కాల్వలు, ప్రధాన కాల్వల మరమ్మతుల కోసం తన వంతు కృషి చేస్తామని ఎస్సార్బీసీ ప్రాజెక్టు చైర్మన్ కాట్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని జిల్లెళ్ల గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తాను ఎస్సార్బీసీ ప్రాజెక్టు చైర్మన్‌గా ఎన్నికయ్యేందుకు సహకరించిన రోడ్లు భవనాల శాఖామంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి, ఎస్సార్బీసీ ప్రాజెక్టు పరిధిలోని సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేయనున్నట్లు తెలిపారు. మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, ఫరూక్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత సహకారంతో నిధులు తీసుకువచ్చి అధ్వాన స్థితిలో ఉన్న ఎస్సార్బీసీ ప్రధాన కాల్వలకు, ఎస్సార్బీసీ పంట కాల్వల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఎస్సార్బీసీ అధికారుల సాయంతో ఎస్సార్బీసీ కాల్వలను మరమ్మతు చేయించి రైతులకు సేవలందిస్తామన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కాట్రెడ్డి

ఎస్టీయూ క్యాలెండర్ల ఆవిష్కరణ


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

చాగలమర్రి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): చాగలమర్రి గ్రామంలోని బాలుర, బాలికోన్నత పాఠశా లలో మంగళవారం ఎస్టీయూ క్యాలెండర్ల ను ఆవిష్కరించి ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు శాస్త్రీ, విజయలక్ష్మి, ఎస్టీయూ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశంకర్, సంఘం నాయకులు మాబుహుసేన్, శేషాద్రి, సురేషప్ప, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురు విద్యార్థుల ఎంపిక

రుద్రవరం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎడ్యుకేషన్ ఎఫ్‌మణి మెరిట్ టెస్ట్ స్కాలర్‌షిప్‌కు ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పాఠశాల నుంచి 20 మంది విద్యార్థులు పరీక్ష రాయగా ఏడుగురు ఎంపికయ్యారన్నారు. విద్యార్థులకు ప్రతి సంవత్సరం రూ. 45వేల చొప్పున ప్రతి విద్యార్థికి రెండు సంవత్సరాలు రూ. 90వేలు స్కాలర్‌షిప్ అందుతుందన్నారు. మెయిన్స్ 2025 జనవరి 19న మరో సారి ఉంటుందని తెలిపారు.

విజయవంతం చేయండి

కొలిమిగుండ్ల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 5న విజయవాడలో నిర్వహించనున్న హైందవ శంఖారావం సభను విజయవంతం చేయాలని సమరసత ప్రతినిధులు శ్రీనివాసులు, చంద్ర శేఖరరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం హైందవ శంఖారావం సభ విజయవంతంపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో మహేష్ శర్మ, సభ్యులు పాల్గొన్నారు.